కేంద్రం ప్రజా వ్యతిరేక విధానాలను వీడాలి

- బీఆర్‌టీయూ, వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు
- కేంద్రప్రభుత్వ తీరును నిరసిస్తూ భారీ ర్యాలీలు, నిరసనలు
- గ్రామీణ భారత్ బంద్ విజయవంతం

తుంగతుర్తి : ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు

మద్దిరాల : సూర్యాపేట-దంతాలపల్లి రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న రైతు సంఘాల నాయకులు

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 16 : పదేండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతులు, కార్మికులు, సామాన్య ప్రజలకు చేసిందేమి లేదని బీఆర్‌టీయూ, వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. బీజేపీ అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన గ్రామీణ భారత్ బంద్ విజయవంతం అయింది. ఈ సందర్భంగా ఆయా నాయకులు మాట్లాడుతూ.. దేశాన్ని లూటీ చేసిన మోదీని గద్దె దింపే వరకు తమ పోరాటం ఆగదన్నారు. రైతులు, కార్మికులు, శ్రామికులు, పేద ప్రజల ప్రయోజనాల కంటే కార్పొరేట్లకు మేలు చేసే విధానాలను అమలు చేసినట్లు దుయ్యబట్టారు. కనీస వేతనాలు పెంచకుండా జీవన ప్రమాణాలు ఎలా మెరుగు పడుతాయని ప్రశ్నించారు. 8గంటల పని విదానాన్ని కొనసాగించాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి వారిని పర్మినెంట్ చేయాలని, హమాలీ, ఆటో మోటార్ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, గ్రామ పంచాయతీ కార్మికులను, కేజీబీవీ, మోడల్ స్కూల్స్ తదితర సంస్థల్లో పని చేస్తున్న వారందరినీ పర్మినెంట్ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుడు వై.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు వెంపటి గురూజీ, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, కౌన్సిలర్ ఎస్.కె.తాహేర్, బీఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ కార్మిక విభాగం అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్, కార్మిక సంఘం నాయకుడు శివరాంనాయక్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులు, సీడబ్ల్యూసీ హమాలీ, రైస్‌మిల్ హమాలీ, బజారు మూటా హమాలీ, సివిల్ సప్లై, హమాలీ, మున్సిపల్ కార్మికులు, మార్కెట్ దడువాయి, అంగన్‌వాడీ, ఆశ, వస్త్ర దుకాణాల గుమస్తాలు, మిల్లు డ్రైవర్స్, ఆటో కార్మికులు, సీపీఎం, సీపీఐ, ఏఐకేఎంఎస్, సీపీఐ(ఎంఎల్), సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : వామపక్షాల బంద్

కోదాడ రూరల్ : కోదాడ పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఐక్య కార్మిక సంఘాల నాయకులు

నడిగూడెం : ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న కార్మికులు

అర్వపల్లి : బంద్‌లో పాల్గొన్న రైతు కార్మిక సంఘాలు

మేళ్లచెర్వు : సీఐటీయూ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మేళ్లచెర్వు ప్రధాన రహదారిపై రాస్తారోకో

నేరేడుచర్ల : నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ అనుబంధ సంఘం నాయకులు

గరిడేపల్లి : రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న వివిధ సంఘాల నాయకులు

మున్సిపల్ కమిషనర్ల బాధ్యతల స్వీకరణ

సూర్యాపేట కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీనివాస్

నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్‌గా అశోక్ రెడ్డి

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 16 : సూర్యాపేట మున్సిపల్ కమిషనర్‌గా బి.శ్రీనివాస్ శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ ఎస్.వెంకట్రావ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో ఈఈ జీకేడీ ప్రసాద్, ఆర్ఐ శివరాం రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్‌గా అశోక్‌రెడ్డి

నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్‌గా ఎ.అశోక్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన వెంకటేశ్వర్లు మంచిర్యాల జిల్లాకు బదిలీ కాగా నేరేడుచర్ల మున్సిపాలిటీలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న అశోక్‌రెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా ఇక్కడకు వచ్చారు.

ఘనంగా రథ సప్తమి వేడుకలు

అర్వపల్లి సూర్యనారాయణస్వామి

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 16 : రథ సప్తమి వేడుకలు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని భూనీలా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో కొంకపాక రాధాకృష్ణమూర్తి-సీతాకుమారి ఆధ్వర్యంలో మహా సౌరయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వాదశావరణ పూజలు, సూర్య నమస్కారాలు, సౌర హోమ పూజలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సాయిశర్మ, భక్తులు పాల్గొన్నారు.

బొడ్రాయిబజార్ : రథ సప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు సామూహిక సూర్య నమస్కారాలు చేసి సూర్య భగవానుడిని ఆరాధించారు. కార్యక్రమంలో హెచ్ఎం కమ్మగంటి ఉదయశ్రీ పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి వేదస్మార్త పాఠశాలలో రథ సప్తమి పర్వదినాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో వేద పాఠశాల గురువు ఫణిశర్మ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని సీతారామ చంద్రస్వామి ఆలయంలో రథ సప్తమి వేడుకలను ఘనగా నిర్వహించారు. స్వామి వారికి ప్రాతఃకాలార్చన అనంతరం 11 సార్లు ఆదిత్య హృదయ పారాయణం చేశారు. సూర్య భగవానుడికి సహస్ర నామాలు పఠించారు. కార్యక్రమంలో ఈఓ కొండారెడ్డి, పాల్గొన్నారు.

హుజూర్ నగర్ రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల ఆదివరహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి ఆలయంలో రథ సప్తమి సందర్భంగా గో పూజను నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ లక్ష్మణ్‌రావు , అర్చకులు మనోహరచార్యులు పాల్గొన్నారు.

అర్వపల్లి ఆలయంలో స్వామి వారి పాదాలను తాకిన భానుడి కిరణాలు

అర్వపల్లి : మండలంలోని తిమ్మాపురంలో గల అఖండ జ్యోతి స్వరూప సూర్య నారాయణస్వామి క్షేత్రంలో రథ సప్తమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉషోదయం వేళ స్వామి వారి పాదాలను సూర్య కిరణాలు తాకాయి. జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా, కామాక్షి భక్తి ప్రచార పీఠాధిపతి విద్యానదేంద్ర సరస్వతి స్వామి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం ఉషా పద్మిని చాయ సమేత సూర్యనారాయణస్వామి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. అంబికా దర్బార్ బత్తి కంపెనీ వారు 5 అడుగుల అగర్‌బత్తిని స్వామి వారికి పంపించారు. కార్యక్రమంలో సౌర ఆరాధకులు జనార్దన్‌స్వామి, గనపురం నరేశ్, ఇందుర్తి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం

కీతవారిగూడెంలో అల్పాహారానికి నగదును అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

గరిడేపల్లి, ఫిబ్రవరి 16 : మండలంలోని కీతవారిగూడెం, రాయినిగూడెం గ్రామాల్లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అల్పాహారం పంపిణీని శుక్రవారం కీతవారిగూడెం జడ్పీహెచ్ ఎస్ హెచ్ఎం ఎం.సువర్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు, అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. అల్పాహారానికి సహకరించిన క్లబ్ మాజీ రీజియన్ చైర్మన్, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ సుందరి నాగయ్య, రాచకొండ శభరినాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, సభ్యులు పాల్గొన్నారు.

కార్పెంటర్ల సమ్మె విరమణ

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 16 : గత వారం రోజులుగా జిల్లా కేంద్రంలో కార్పెంటర్ వర్కర్లు చేస్తున్న సమ్మెను విరమిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు బైరోజు లింగాచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12 నుంచి చేపట్టిన సమ్మె 16 వరకు కొనసాగినట్లు వెల్లడించారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించుకుని పరిష్కరించుకోవడంతో కార్పెంటర్లు యదావిధిగా పనులు చేసుకోచ్చని పేర్కొన్నారు.

పీహెచ్‌సీ సమావేశ మందిర నిర్మాణానికి శంకుస్థాపన

నేరేడుచర్ల పీహెచ్‌సీలో సమావేశ మందిర నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్

నేరేడుచర్ల, ఫిబ్రవరి 16 : నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సీఎస్ఆర్ నిధుల నుంచి మంజూరైన రూ.12 లక్షలతో చేపట్టే సమావేశ మందిర నిర్మాణ పనులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సరిత, జడ్పీటీసీ రాపోలు నర్సయ్య, పాలకవీడు ఎంపీపీ భూక్యాగోపాల్, మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు కొణతం చిన్న వెంకట్‌రెడ్డి, నాగయ్య, పాలకవీడు ఎంపీటీసీ ఉపేందర్, వైద్యాధికారులు నాగిని, శృతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్, పంచాయతీ రాజ్ ఏఈ మధు, సూపర్ వైజర్ శ్యామ్‌సుందర్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 16 : విద్యుదాఘాతంతో రైతు మృతిచెందాడు. ఈ ఘటన పెన్‌పహాడ్ మండలం మహ్మదాపురంలో శుక్రవారం జరిగింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన బొలిశెట్టి లింగయ్య (61) తనకున్న మూడు ఎకరాల్లో వ్యవసాయం చేస్తున్నాడు. కాళేశ్వరం జలాలు వస్తాయని భావించి ఈ యాసంగిలోనూ వరి నాటు పెట్టాడు. కాళేశ్వరం నీళ్లపై రాకపై ఆశ లేకపోవడంతో ఎలాగైనా పంటను కాపాడుకోవడం కోసం మోటర్ పైపులు మార్చుకుంటూ వరస తడులపే ఇస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం సైతం మోటారు వద్ద పైపు మార్చే క్రమంలో కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే చనిపోయాడు. లింగయ్యకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వారందరికి పెండ్లి అయింది. భార్య కమలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

హాస్టల్‌లో వసతులు లేక విద్యార్థినుల ఇబ్బందులు

మఠంపల్లి, ఫిబ్రవరి 16 : మండలంలోని మోడల్ స్కూల్ హాస్టల్‌లో వసతులు సరిగ్గా లేక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నట్లు ఎన్ఎస్‌యూఐ మండలాధ్యక్షుడు బానోతు జగన్‌నాయక్ తెలిపారు. శుక్రవారం హాస్టల్‌ను సందర్శించి మాట్లాడారు. హాస్టల్‌లో నీళ్లు సరిగ్గా రావడం లేదని, గదులకు డోర్లు, ఫ్యాన్లు లేవని తెలిపారు. హాస్టల్‌లో వసతులు కల్పించి మెనూ ప్రకారం భోజనం అందించాలని పేర్కొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

తుంగతుర్తి, ఫిబ్రవరి 16 : మండలంలోని దేవునిగుట్టతండాలో గురువారం రాత్రి షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధమైంది. సుమారు రూ.లక్ష మేర ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితురాలు తెలిపింది. బాధితురాలు పూలమ్మ తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి కరెంట్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక్క సారిగా మంటలు చెలరేగి గుడిసెపై పడడంతో గుడిసె పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపింది. తాసీల్దార్, ఆర్ఐ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. దాతలు ముందుకు వచ్చి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- విద్యుత్ ఏఈ ప్రణయ్‌కుమార్

నూతనకల్, ఫిబ్రవరి 16 : గృహజ్యోతి పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ ఏఈ ప్రణయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని సోమ్లాతండా, బక్కహేమ్లాతండా, టీక్యాతండా, తాళ్లసింగారం గ్రామాల్లో విద్యుత్ వినియోగదారుల వివరాల నమోదును ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది తొట్ల వెంకన్న, సైదులు, రాజేశ్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ సీఈఓపై వచ్చిన ఆరోపణలపై విచారణ

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 16 : మేళ్లచెర్వు పీఏసీఎస్ సీఈఓ వెంకట్‌రెడ్డిపై వచ్చిన ఆరోపణలపై అధికారులు శుక్రవారం విచారణ చేపట్టారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ అంజయ్య, ఆడిటర్ అంబేద్కర్, పలువురు సభ్యులను విచారించారు. పరిమితికి మించి దీర్ఘకాలిక రుణాల మంజూరులో అవకతవకలు, కొత్త గోడౌన్ నిర్మాణంలో చేతివాటం, ధాన్యం రవాణా చార్జీలు రైతులకు చెల్లించకుండా చెల్లించినట్లు రికార్డుల్లో నమోదు వంటి అంశాలపై వారి నుంచి స్టేట్‌మెంట్ నమోదు చేశారు. మరో రెండు రోజులు విచారణ కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చెక్కులను పంపిణీ చేస్తున్న ఎంపీపీ పద్మాసైదేశ్వర్‌రావు, తాసీల్దార్ జ్యోతి

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 16 : మండల వ్యాప్తంగా 60 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొట్టె పద్మాసైదేశ్వర్‌రావు, తాసీల్దార్ జ్యోతి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐలు వాసు, శశిధర్, సీనియర్ అసిస్టెంట్ ప్రమోద్, జూనియర్ అసిస్టెంట్ రవీంద్రబాబు, నాయకులు గోవింద రెడ్డి, బాలరాజు, అబ్బాస్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థిని ఆత్మహత్యలో దోషులను శిక్షించాలి

- టీఎమ్మార్పీఎస్ నాయకులు

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 16 : ఇమాంపేట గురుకుల కళాశాలలో విద్యార్థిని దగ్గుపాటి వైష్ణవి ఆత్మహత్యపై ప్రభుత్వం విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పుట్టల శ్రావణ్ కుమార్‌మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో వైష్ణవి తల్లిదండ్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైష్ణవి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ ఆత్మకూర్.ఎస్ మండలాధ్యక్షుడు బొల్లె అశోక్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యా రంగానికి కేంద్రం ఆరు శాతం నిధులు కేటాయించాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనీల్‌కుమార్

నేరేడుచర్ల, ఫిబ్రవరి 16 : ప్రభుత్వ విద్యారంగానికి కేంద్ర ప్రభుత్వం కనీసం ఆరు శాతం నిధులను కేటాయించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనీల్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్వహించిన దేశవ్యాప్త సమ్మెకు సంఘీభావంగా మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామంలోని జడ్పీహెచ్ఎస్, ఎంపీఎస్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేయాలని, ఇన్‌కమ్ ట్యాక్స్ స్లాబ్‌ను సవరించాలని, నూతన జాతీయ విద్యా విధానం ఎన్ఈపీ-2020ను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో గెజిటెడ్ హెచ్ఎం ఎల్.శ్రీనివాస్‌రావు, డీటీఎఫ్ నాయకుడు గోపయ్య పాల్గొన్నారు.

140 క్వింటాల పీడీఎస్ బియ్యం పట్టివేత

కోదాడ రూరల్, ఫిబ్రవరి 16 : అక్రమంగా ఇంట్లో నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని రూరల్ పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన శుక్రవారం మండలంలోని దొరకుంట శివారులో గల నెమలిపురి కాలనీలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీకి చెందిన చింతారెడ్డి కోటిరెడ్డికి చెందిన పాత ఇంట్లో సుల్తానీ రాంబాబు 350 బస్తాల రేషన్ బియ్యాన్ని నిల్వ చేసిడన్న సమాచారం మేరకు రైడ్ చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

స్వపరిపాలనా దినోత్సవంలో విద్యార్థులు

మఠంపల్లి, ఫిబ్రవరి 16 : మండలంలోని భోజ్యతండా ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజా ప్రతినిధులుగా, అధికారులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో హెచ్ఎం రణబోతు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లుంబాతండాలో సేవాలాల్ జయంతి

గరిడేపల్లి, ఫిబ్రవరి 16 : మండలంలోని శీత్లాతండా గ్రామ పంచాయతీ పరిధిలో గల లుంబాతండాలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని గిరిజనులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘ నాయకులు మాట్లాడుతూ.. ప్రతి ఏడాది ఫిబ్రవరి నెలాఖరు వరకు సేవాలాల్ జయంతి వేడుకలను జరుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగా బోగ్ బండార్ నిర్వహించి సేవాలాల్ స్ఫూర్తిని కొనియాడారు. సంఘం నాయకులు కృష్ణా నాయక్, బాబూనాయక్, నాగేశ్వర్‌రావు, శంకర్‌నాయక్, పూల్‌సింగ్, శీత్లానాయక్, శ్రీనునాయక్, సైదానాయక్ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు మూసిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బానోతు కోటమ్మ**, W/o: టీక్య, వయస్సు : 42 సం॥లు, వృత్తి : గృహిణి, నివాసం : ఇ.నo. 2-79, కొత్తగోల్ తండ గ్రామం, అనంతగిరి మండలం, సూర్యాపేట జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద మూసిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : నల్లగొండ జిల్లా రిజిష్టారు వారి అజ్ఞాయిషికి లోబడి కోదాడ సబ్ రిజిష్టారు వారి కార్యాలయాధికార పరిధిలో యున్న సూర్యాపేట జిల్లా, అనంతగిరి మండలం, కొత్తగోల్‌తండ గ్రామ పంచాయితీ, గ్రామకంఠంలో చేరియుండి అనంతగిరి రెవిన్యూ లిమిట్స్‌లోని, మరియు కొత్తగోల్‌తండ గ్రామపంచాయితీ కార్యాలయములో రివిజన్ రికార్డులలో నమోదు కాబడిన Assessment No.144 ద్వారా ఇంటి నెం. 2-28 దాఖలా RCC SFT 320లుగా యున్న ఇల్లు, కరెంటు వగైరా అన్ని వసతులతో సహా గిఫ్ట్ విస్తీర్ణం : చ॥గ॥ 111కు సరియైన : చ॥మీ॥ 92.796లకు **డాక్యుమెంట్ నెం. 314/2024** గల ఆస్తికి హద్దులు : **ఉత్తరం** : బాణోతు జింతా గారి స్థలం, **దక్షిణం** : బాణోతు బాబు గారి స్థలం, **తూర్పు** : NSP కాల్వకట్ట మరియు GP రోడ్డు, **పడమర** : బాణోతు భిక్షం గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Tirumalagiri Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తి రిజిస్టార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి దొడ్డి ప్రేమల, భర్త: దేవదానం గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహరముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా రిజిస్ట్రారు నల్లగొండ, సబ్-రిజిస్ట్రారు సూర్యాపేట వారి జ్యూరిస్ డిక్షన్‌లోనూ, జిల్లా పరిషత్ సూర్యాపేట మండల పరిషత్తు: నాగారం, పేరబోయినగూడెం గ్రామ పంచాయితీ రికార్డులలో గల ఇంటి నెం. 4-4/2 గా నమోదై యున్నట్టి ఇల్లు గల ఖాళీ స్థలము విస్తీర్ణము: 291.66 చ.గ.లు సరియగు 243.86 చ.మీ.లలో ఖాళీ స్థలం నిర్మించిన ఆర్.సి.సి. కట్టుబడి విస్తీర్ణము: 100.00 చ.అడుగులు కలిగిన ఇంటీరియర్ రెసిడెన్షియల్ ఏరియాలో ఈ దిగువ హద్దులు కలిగి యున్నది. హద్దులు: ఉత్తరము: దొడ్డి బాబు గారి స్థలం, దక్షిణము: 12 అడుగుల రోడ్డు, తూర్పు: 12 అడుగుల రోడ్డు, పడమర: 12 అడుగుల రోడ్డు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Tirumalagiri Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తి రిజిస్టార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి దాచేపల్లి అనంతలక్ష్మి, భర్త: వెంకన్న గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహరముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా రిజిస్ట్రారు నల్లగొండ, సబ్-రిజిస్ట్రారు సూర్యాపేట వారి జ్యూరిస్ డిక్షన్‌లోనూ, జిల్లా పరిషత్ సూర్యాపేట, మండల పరిషత్తు: తిరుమలగిరి, గ్రామ పంచాయితీ బోర్డు జలాల్‌పురం, జలాల్‌పురం గ్రామ శివారులో గల ఇల్లు ఇంటి నెం. 3-90 గల దాని భాగము విస్తీర్ణం: 233.3 చ.గ.లు సరియగు 195.06 చ.మీ.లలో కట్టుబడి విస్తీర్ణము: 100.00 చ.అ.లు ఆర్.సి.సి. గా నిర్మించబడినట్టి ఇల్లు ఇంటీరియల్ రెసిడెన్షియల్ ఏరియాలో ఉండి ఈ దిగువ హద్దులు కలిగి యున్నది. హద్దులు: ఉత్తరము: వెంకటనారాయణ గారి ఇళ్లు, దక్షిణము: ముత్తినేని శ్రీనివాస్ గారి ఇల్లు, తూర్పు: 30 అడుగుల రోడ్డు, పడమర: ఇతరుల ఖాళీ